# ఈ ఏడాదిలో ఐపిఓల జోరు

**● 15 వేల కోట్ల విలువచేసే ఆఫర్లు ● సెబీ అనుమతి కోసం పలు కంపెనీలు ● ప్రస్తుతం రూ.12,500 కోట్లు సేకరించే పనిలో 25 కంపెనీలు**

**న్యూఢిల్లీ:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పలు కంపెనీలు ఐపిఒల జోరు కనిపించనుంది. తమ వ్యాపారాన్ని విస్తరించేందుకు కంపెనీలు ఐపిఒ (ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్)ల బాట పట్టనున్నాయి. దాదాపు రూ.15 వేల కోట్లను సేకరించనున్నాయి. వ్యాపార విస్తరణ, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను అందుకునేందుకు, రుణాలను తిరిగి చెల్లించేం దుకు సంస్థలు పబ్లిక్ ఆఫర్‌కు వెళుతున్నాయి. వీటిలో దిలీప్ బిల్డ్‌కాన్, న్యూఢిల్లీ సెంటర్ ఫర్ సైట్, ఉజ్జీవన్ ఫైనాన్షియల్ సర్వీసెస్, క్యూస్ కార్ప్, హిందూజా లేలాండ్ ఫైనాన్స్, సీవే షిప్పింగ్, లాజిస్టిక్స్ వంటి సంస్థలు ఉన్నాయి. వచ్చే నెలల్లో వాటా విక్రయం ఆఫర్‌ను ప్రారం భించేందుకు ఇవి ప్రయత్నిస్తున్నాయి. ప్రస్తుతం 25 కంపెనీలు దాదాపు రూ.12,500 కోట్లు సేక రించనున్నాయని, దీనికి గాను సెబీ(సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా) నుంచి అనుమతి కోసం ప్రయత్నిస్తున్నాయని ప్రైమ్ డేటాబేస్ ఎండి ప్రణవ్ దాల్జీ అన్నారు.

మరో ఆరు కంపెనీలు సుమారు రూ.3000 కోట్లను సేకరించ నున్నాయని, ఇవి కూడా సెబీ అనుమతి కోసం చూస్తున్నాయని ఆయన తెలిపారు. రుణాలను తిరిగి చెల్లించేందుకు, అదే సమయంలో వ్యాపారాన్ని పెంచు కునేందుకు ఐపిఒ బాటే మార్గమని ఈ సంస్థలు భావి స్తు న్నాయి. సమీప భవిష్యత్‌లో అనేక సంస్థలు సెబీకి దరఖాస్తు చేసుకోనున్నాయి. కొందరు నిపుణులు తెలిపిన ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఐపిఒ మార్కెట్ జోరు కనిపి ంచనుందని, గత మూడు నెలల్లో(జనవరి–మార్చి) అర డజను కంపెనీలు ఇప్పటికే సెబీకి ముసాయిదా పత్రాలను దాఖలు చేశాయి. ఏడు కంపెనీలు.. ఈక్విటాస్ హోల్డింగ్స్, ఇన్ఫిబీమ్ ఇన్‌కార్పొరేషన్, భారత్ వైర్ రోప్స్, హెల్త్‌కేర్ గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్, క్విక్ హీల్ టెక్నాలజీస్, టీమ్ లీజ్ సర్వీసెస్, ప్రెసిషన్ క్యామ్‌షాఫ్ట్స్ ఈ సంవత్సరం ఐపిఒతో రానున్నాయి. 2015–16 సంవత్సరం ముగింపు నాటికి ఐపిఒ ద్వారా దాదాపు రూ.14,461 కోట్లు సేకరించగా, గత ఐదేళ్లలో ఇదే అత్యధి కంగా ఉంది. 2014–15 సంవత్సరంలో ఐపిఒ ద్వారా పలు కంపెనీలు రూ.2,770 కోట్లు సేకరించాయి. గత ఆర్థిక సంవ త్సరంలో చిన్న, మధ్యతరహా పరిశ్రమల హవా కనిపించింది. 50 చిన్న, మధ్యతరహా సంస్థలు దాదాపు రూ.311 కోట్లు సేకరించాయి. 2014–15 సంవత్సరంలో 38 ఐపిఒల ద్వారా రూ.250 కోట్లు సేకరించారు. ఆకర్షణీయమైన ధరతో వస్తున్న ఐపిఒలకు ఇన్వెస్టర్ల నుంచి అద్వితీయమైన స్పందన వస్తోందని, ఇవి లిస్ట్ అయి మరింత రాబడి పొందుతామని వారు ఆశిస్తున్నారని మార్కెట్ నిపుణులు అంటున్నారు. దీనికి విరుద్ధంగా ఐపిఒ అధిక ధర ఉంటే అది లిస్ట్ అయ్యే అవకాశాలు తక్కువగా ఉన్నాయి.

